

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 26 జూన్ 2024 పేజీలు 8

## బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం

### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం రేగోడు కేజీబీవీ ని పరిశీలించారు.విద్యార్థినిలకుఅందుతున్నబోధనా విధానాన్ని,మెనూ పరిశీలించారు.ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు .అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు.స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో. ప్రాథమిక స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీ యొక్క లక్ష్యంచెప్పారు.విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీఉపాధ్యాయులుసమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంగన్‌వాడి కేంద్రాలలో పూర్వ...

# ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు

- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ
- ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్
- త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌలిక వసతుల కల్పన
- జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి
- పిల్లల పోషక లోపాల నివారణ కట్టుదిట్టమైన చర్యలు

**పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మహిళా శిశు**

### సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు.మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి పై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు.ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు.

వివరాలు 4లో

## వానాకాలం పంటల సాగుపై అవగాహన : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; అన్నదాతలకు సాగులో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం 'రైతు నేస్తం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింద ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.మంగళవారం కొండాపూర్ మండల కేంద్రం లోని రైతు వేదిక భవనం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు.అందులో భాగంగా ప్రధమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లబ్ధి చేకూరుతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరు పైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయాలనీ వ్యవసాయ అధికారుల ను ఆదేశించారు.కొండాపూర్ రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అంబికా సోని, వ్యవసాయ అధికారులు గణేష్, ప్రతిభ, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న బిర్లా ఓపస్ ఇంటరాక్టివ్ ఎక్స్‌పో

**బిర్లా ఓపస్ ఉత్పత్తి శ్రేణి ప్రత్యేక లక్షణాలను తెలుసుకునేందుకు వాణిజ్య సముదాయానికి చెందిన ప్రతినిధులకు ప్రత్యేక యాక్సెస్!**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఫిబ్రవరి 2024లో, ఆదిత్య బిర్లా గ్రూప్ 'బిర్లా ఓపస్' విడుదలతో పెయింట్ పరిశ్రమలోకి గణనీయమైన ముందడు గు వేసింది. బిర్లా ఓపస్ 2,300 పైగా లేతరంగు ఎంపికలతో నీటి ఆధారిత పెయింట్‌లు,ఎనామెల్స్ ,వుడ్ ఫినిషింగ్‌లు,వాల్‌పేపర్‌లతో సహా 145 ఉత్పత్తులను,1,200 ఎస్‌కేయుల అందిస్తూ భారతదేశంలోని ప్రముఖ పెయింట్ బ్రాండ్‌లలో ఒకటిగా అవతరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. దేశవ్యాప్తంగా కీలక మార్కెట్‌లలో విజయవంతమైన ఎక్స్‌పోలను అనుసరించి, బిర్లా ఓపస్ దేశవ్యాప్తంగా తన వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు 180కి పైగా ప్రాంతాల కు దీన్ని మరింత విస్తరిస్తోంది.దీనితో, బిర్లా ఓపస్ ఎక్స్‌పో మ్యాప్‌కు తదుపరి స్టాప్ 24,25 జూన్ న తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రక నగరం హైదరాబాద్ కు చేరుతోంది.వ్యాపార భాగస్వాములు ముఖ్యంగా డీలర్లు, పెయింటర్లు, కాంట్రాక్టర్లు,ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్‌లతో సంబంధాలను పెంపొందించుకోవడం, బలోపేతం చేసుకోవడమే నిర్వహిస్తున్న ఈ ఎక్స్‌పోలో బిర్లా ఓపస్ ఉత్పత్తుల శ్రేణిని, ఉత్పత్తి యూఎస్‌పీ లను ప్రదర్శించేందుకు వ్యాపార భాగస్వాము లకు వచ్చి ఉన్నతమైన ఉత్పత్తిని పరిశీలించి నాణ్యత పరిధి ని తెలుసుకునేందుకు ఒక వేదికను అందించేలా రూపొందించారు.జేఆర్‌సీ కన్వెన్షన్స్,ట్రేడ్ ఫెయిర్స్, సర్వే నెం.4, విస్పర్ వ్యాలీ పక్కన, జూబ్లీ హిల్స్, నార్నే రోడ్, ఫిల్మ్ నగర్, హైదరాబాద్ ,తెలంగాణ లో జూన్ 24,25,మంగళవార బిర్లా ఓపస్‌ఎక్స్‌పో జరిగింది. బిర్లా ఓపస్ సీఈఓ రక్షిత్ హర్‌గేవ్ మాట్లాడుతూ,"మేము175 పైగా ప్రదేశాలలో ఎక్స్‌పోల నిర్వహణతో భారతదేశం లోని ప్రతి ప్రాంతానికి చేరుకునేందుకు కట్టుబడి ఉన్నాము. వ్యాపార భాగస్వాములు అంటే డీలర్లు, పెయింటర్లు, కాంట్రాక్టర్లు,ఆర్కిటెక్ట్‌లు ఇంటీరియర్ డిజైనర్లను స్వాగతిస్తున్నాము. బిర్లా ఓపస్ హౌస్ ఆఫ్ పెయింట్స్ పూర్తి స్థాయి ఉత్పత్తులకు సంబంధించిన సమగ్ర స్థాయి వివరాలు తెలియజేసేందుకు మా వాణిజ్య భాగస్వాములతో లోతైన దీర్ఘకాల సంబంధాలను ఏర్పరచుకోవడం లో మాకు సహాయపడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.



# యువతలో నైపుణ్యం లక్ష్యంగా నోయిడాలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్: నోయిడా స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎన్‌ఎస్‌ఈజెడ్) సహకారంతో క్యాప్‌జెమినీ, ఉత్తరప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స ఇన్ స్కిల్లింగ్‌ను ప్రారంభించారు. అత్యాధునిక సెంటర్‌లో తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కౌన్సెలింగ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు కోడింగ్, టింకరింగ్, రోబోటిక్స్ సౌకర్యాలతో కూడిన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ (ఎస్టీఈఎం) ల్యాబ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. విద్యార్థులకు అనుకూల అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం. ఇది నిరుద్యోగులు, బలహీన యువకులను చేరుకోవడం ద్వారా భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడంలో సహాయపడటం, జెనరేటివ్ ఏఐ, రోబోటిక్స్, ఫిన్‌టెక్ వంటి కొత్త సాంకేతికతలలో అధునాతన శిక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. దేశం డిజిటల్ ఇన్‌క్లూజన్ విజన్‌తో అనుసంధానించబడిధని తెలిపారు. సాంకేతిక ద్వారా రూపొందించబడిన కొత్త ప్రపంచంలో అవకాశాలను స్వీకరించడానికి భారతదేశ యువకులను సిద్ధం చేస్తుందన్నారు. ఈ కేంద్రం 360 డిగ్రీల విధానాన్ని అవలంబిస్తుందన్నారు. కెరీర్ ప్రయాణంలో వ్యక్తులకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. ఇది క్యాప్‌జెమిని సర్టిఫికేషన్, మెరుగైన ఎక్స్‌పోజర్ కోసం లైవ్ ఇండస్ట్రీ ప్రాజెక్ట్‌లతో మరింత అనుబంధించబడిందని తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులను ప్రముఖ రిక్రూటర్‌లతో ఉంచడం, ఆకాంక్షాత్మక ఉద్యోగాలలో స్థిరమైన కెరీర్‌లను ప్రారంభించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఇది వ్యవస్థాపకత మద్దతు కోసం ఒక వేదికగా కూడా పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు, యువత ఆలోచనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్యాప్‌జెమినీ, ఎన్‌ఎస్‌ఈజెడ్ మధ్య ఈ సహకారం ఎస్‌ఏపీ, నాస్కామ్ ఫౌండేషన్, ఎస్ ఫౌండేషన్, ఎఆర్‌ఎఫ్ ఫౌండేషన్, ఆధార్, ఎడుబ్రిడ్జ్, ది ఇన్నోవేషన్ స్టోరీతో సహా అనేక ఇతర భాగస్వాముల సహకారంతో మరింత బలపడిందని తెలిపారు.

## చార్మినార్ మండల పరిధిలో బోనాల పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : తహసీల్దార్ కె. నిహారిక

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చార్మినార్ మండల పరిధిలో జూలై, నెల 7వ తేదినుంచి ప్రారంభం అయ్యే బోనాల పండుగ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకుని మతసామరస్యాన్ని చాటిచెప్పాలని చార్మినార్ మండల తహసిల్దార్ కె. నిహారిక కోరారు. సోమవారం మండల కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతోకల్సి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సమీక్షా సమావేశంలో సమావేశంలో ప్రధానంగా విద్యుత్ సరఫరా,వీధి దీపాలు నిర్వహణ,ఇంజినీరింగ్ పనులు,సివరేజీ, సానిటేషన్, డెబ్రీస్,ట్రీ కట్టింగ్,వర్షపు నీరు,ప్యాచ్ వర్క్స్,భద్రత ప్రమాణాలు,ట్రాఫిక్ సమస్యలు వంటి సమస్యలపై ప్రధానంగా సంబంధిత అధికారులతో చర్చించారు.



# అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణానికి ఏర్పాట్లు



- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడి
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు
- అధికారులు సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూం ద్వారా నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్ మెజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టింది. ఇప్పటికే దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇక ముఖ్యమైన దేవాలయాల వారీగా సమావేశాలు కొనసాగుతుండడంతో జూలై 8,9,10 వ తేదీల్లో జరిగే బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం ,ఉత్సవాల పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది! మినిస్టర్ పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

**-సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :విద్యాశాఖ తక్షణమే మంత్రిని నియమించాలని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రైవేట్ రంగాన్ని కట్టడి చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విద్యా దీక్ష కార్యక్రమం జరిగింది .మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగిన విద్యా దీక్షను సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో 30% బడ్జెట్ విద్యారంగానికి కేటాయించాలని ఆయన కోరారు . గురుకుల విద్య సంస్థల ఇంటిగ్రేటెడ్ పద్ధతిని పైలెట్ ప్రాజెక్టుగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్య ను తక్షణమే కట్టడి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ డెమొక్రటిక్ జెఎసి చైర్మన్ కోల జనార్దన్ మాట్లాడుతూ ..విద్య రంగంలో కామన్ విద్య విధానాన్ని అమలు చేయాలని కోరారు. సోషల్ జస్టిస్ ఫోరమ్ చైర్మన్ ప్రొ. ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ తక్షణమే విద్య వ్యవస్థ లో ఖాళీ లను భర్తీ చేయాలని కోరారు.

ఈ విద్య దీక్ష కు మద్దతు గా పలువురు సామాజిక వేత్తలు, పలు రాజకీయ పార్టీల నేతలు వచ్చి సంఘీభావం పలికారు బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్, వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పాండురంగ చారీ తెలంగాణ రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు నక్క యాదీశ్వర్, ద్రవిడ మున్నెట్ర కజగం పార్టీ తెలంగాణ అధ్యక్షులు అశోక్ శాక్య , కార్పొరేట్ నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాస్ ,బిసి రాష్ట్ర నాయకురాలు కరుణ శ్రీ,బిసి రాష్ట్ర నాయకులు దుర్గయ్య గౌడ్ , ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జెల్ల వెంకటేష్ ,సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కే వి గౌడ్ , పార్టీ అధికార ప్రతినిధి చెన్న శ్రీకాంత్, విద్యార్థి విభాగం అధ్యక్షులు పంచిక అశోక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ బస్తీలో పర్యటించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మంగళవారం జలమండలి అధికారులతో కలిసి పైప్లైన్ బస్తీలో పర్యటించారు. హిమాయత్ నగర్ డివిజన్ పైప్లైన్ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న తాగునీటి పైపులైన్ పనులను పరిశీలించారు. పనులు ఆపివేయడాన్ని కార్పోరేటర్ తప్పుపట్టారు. జలమండలి డిజిఎం సన్యాసిరావు, మేనేజర్ మహేందర్ రెడ్డిలతో జరుగుతున్న పనులపై చర్చించారు. పైపులైను ఏర్పాటు బస్తీ అంతటా బస్తీ వాసుల డిమాండ్ మేరకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరగా పనులను పూర్తి చేసి బస్తీ వాసులకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామన్ గౌడ్, మహేష్, శంకర్ , బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 రాష్ట్ర అధ్యక్షులు పాల్వ శ్రీనివాస్ నాయి గారి జన్మదినోత్సవం పురస్కరించుకున్న సందర్భంగా వారికి ఘనంగా అడ్వైజర్ రామకృష్ణ గారు మరియు ఆర్గనైజింగ్సెక్రెటరీ రమేష్ కోడి చెర్ల అదేవిధంగా సంగారెడ్డి ప్రెసిడెంట్ మామిళ్ళ నాగభూషణం గారు వైస్ ప్రెసిడెంట్ వీరన్న గారు క్యాషియర్ సత్తయ్య గారు సన్మానించడం జరి గింది. ఇందులోపాల్గొన్నవారు ఇంద్రనగర్ వైస్ ప్రెసిడెంట్ సింగిడాల రూ పేష్ గారు పుస్తకాల సురేష్ గారు పాల్గొనడం జరిగింది.అంబర్పేట్ మేజర్ న్యూస్ :

# సాహెబ్‌నగర్‌లో మాయమైన రాచకాలువ

● సౌభాగ్యనగర్‌లో రాచకాలువను పరిశీలించిన అధికారులు ● మాయమైన రాచకాలువ స్థానంలో రహదారి, నిర్మాణాలు ● సర్వే చేసి మార్కు చేశామన్న అధికారులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్ పరిదిలోని సర్వేనెంబర్ 125లో గల రాచకాలువను మంగళవారం అధికారులు పరిశీలించారు. రాచకాలువ గల ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కాలనీల వాసుల ఫిర్యాదు మేరకు మండల తాహాశీల్దార్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యటించి కాలును పరిశీలించారు. కాలువ ప్రాంతంలో సాగిన నిర్మాణంలోని కొంత భాగం ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వస్తుందని అంతుకు గాను మార్కింగ్ కూడా చేసినట్లు సందర్భంగా ఎమ్మార్వోతెలిపారు. ఈ సందర్భంగా తాము నిర్వహించిన ఆధారంగా రిపోర్ట్‌ను ఇరిగేషన్ అదికారులకు పంపిస్తామని ఎమ్మార్వో తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, కాలువలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. అయితే కాలువలో ఉన్న నిర్మాణాలకు జిహెచ్‌ఎమ్‌సి అనుమతులు ఎలా ఇచ్చిందనే విషయంపై కాలనీ వాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుంచి కాలనీ లే అవుట్ కాలువ ప్రాంతంలో నిర్మాణం జరిగే ప్లాట్లకు సంబంధం లేదని, రాచకాలువను ఆక్రమించి నిర్మిస్తున్నారని కాలనీ వాసులు ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ అధికారుల, ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు పలుమార్లు వచ్చి పరిశీలించారే తప్ప నియంత్రించ లేక పోయారని కాలనీ వాసులు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల సమన్వయం లోపంతో రాచకాలువ మాయమైందని కాలనీ వాసులు కబ్జాకు గురయిందని కాలనీ వాసులు, రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి ఏండ్ల నాటి రాచకాలువను పునరుద్దరించాలని కోరుతున్నారు.

# వారాహీ దేవి నవరాత్రులు జులై 6 నుండి 14 వరకు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ఆర్కే పురం లోని కుర్తాల పీఠం వారాహి సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయములో శ్రీ వారాహి దేవి నవరాత్రులు జులై 6 నుండి 14 వరకు జరుగును. నవరాత్రుల కరపత్రమును ఈరోజు దేవాలయములో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ నవరాత్రులలో ప్రతిరోజు ఉ..6.30..విశేష అభిషేకము, ఉ.10.30 మహిళలచే కుంకుమార్చన, సా.6.00... రోజు ఒక పారాయణము. లలితా, విష్ణు, సౌందర్య లహరి, హనుమాన్ చాలీసా పారాయణము. రా.7.30.. మహా నక్షత్ర హారతులు. జూలై 10 సా.6.00 లకు.. లక్ష బిల్వార్చన, జూలై 12 సా.6.00 లకు.. లక్ష పుష్పార్చన జరుగుతాయని తెలిపారు. వివరములకు సెల్ 8977788066 లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమములు విట్టల్ శర్మ, సాయి కుమార్ శర్మ , అరుణ , హేమ , విజయలక్ష్మి, సుగుణ, భవాని, అవనిక తదితరులు పాల్గొన్నారు

## కళింగలో హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత ప్రదర్శన ప్రారంభించిన నటి తాక్షి చిత్గోపాకర్!



సోమాజిగూడ /మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన టాలీవుడ్ వర్ధమాన నటి తాక్షి చిత్గోపాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని తాక్షి చిత్గోపాకర్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 30 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బ్రాండాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.



ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్లో ఐటీ మినిస్టర్ నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న తర్వాత కలిసి శుభాకాంక్షలు తెలిపి, తెలంగాణ రాష్ట్రం లో టిఎన్టియుసి ఆద్వర్యం లో పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి చేస్తున్న విధానం తెలిపిన తెలంగాణ రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్ రావు. జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# కుమారుడి ఇంటికి వెళ్లిన తండ్రి అదృశ్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తన విలువైన వస్తువులు తెచ్చేందుకు కుమారుడి ఇంటికి వెళ్ళిన తండ్రి అదృశ్యమైన ఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. అడ్మిన్ ఎస్ఐ నరేష్ కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... బజరంగ్ ప్రసాద్ ( 75) అనబడే వ్యక్తి బర్కత్పురాలోని తన కూతురు అన్నా జైన్ వద్ద గత 20 రోజులుగా ఉంటున్నాడు. గత సోమవారం రోజున రాజేంద్రనగర్ లోని అత్తాపూర్ లో ఉంటున్న కుమారుడు సురేష్ అగర్వాల్ ఇంటికి తన వస్తువులను తెచ్చుకునేందుకు వెళ్లాడు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న తను వెళ్లిన రోజు నుంచి తిరిగి కూతురు ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుమార్తె మంగళవారం మధ్యాహ్న సమయంలో తన తండ్రిని వెతికి పెట్టాలంటూ స్టేషన్లో రాతపూర్వక కంప్లైంట్ చేసిందని తెలిపారు. ఈ ఘటనపై తాము స్పందించి బజరంగ్ ప్రసాద్ ఆచూకీ తెలుసుకునేందుకు ఇన్వెస్టిగేషన్ ని ప్రారంభించామని తెలిపారు.

### హైదరాబాద్‌లో తొలిసారిగా ఇండో-ఉజ్బెక్ ఫార్మా బిజినెస్ ఫోరం

## వాణిజ్యం, పెట్టుబడులకు సరికొత్త దారులు

### పలు ఎంఓయూలపై సంతకాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్, ఉజ్బెకిస్థాన్ దేశాల మధ్య ఫార్మా రంగంలో వాణిజ్యం, పెట్టుబడుల అవకాశాలను మరింత పెంచేందుకు ఇండో-ఉజ్బెకిస్థాన్ ఫార్మా బిజినెస్ ఫోరం హైరాబాద్ లో విజయవంతంగా జరిగింది. న్యూఢిల్లీ లోని ఉజ్బెకిస్థాన్ రాయబార కార్యాలయం, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ,నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ లిమిటెడ్ సంయుక్తంగా మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. దీనికి రెండు దేశాల నుంచి ఉన్నత స్థాయి అధికారులతో పాటు పరిశ్రమ దిగ్గజాలు కూడా హాజరయ్యారు. ఈ ఫోరమ్ లో భారతదేశంలోని ఉజ్బెకిస్థాన్ రిపబ్లిక్ రాయబారి సర్డోర్ ఎం. రుస్తంబయెవ్తో సహా విశిష్ట భాగస్వాములు పాల్గొన్నారు; నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దివ్య రాజ్, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ అబ్దుల్లా అజిజోవ్, ఉజ్బెకిస్థాన్ రాయబార కార్యాలయానికి చెందిన నిపుణులు, దౌత్యవేత్తలు , హెటిరో ల్యాబ్స్, భారత్ బయోటెక్ వంటి భారత ఫార్మా కంపెనీలతో పాటు ఇతర ప్రఖ్యాత సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించే దిశగా కీలక అడుగుగా పలు ఎంఓయూలపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాలు భారత్, ఉజ్బెక్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చే జాయింట్ వెంచర్లు, పరిశోధన సహకారాలు, సాంకేతికత బదిలీలకు మార్గం సుగమం చేస్తాయి. దాంతో పాటు..పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కూడా జరిగాయి. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడానికి, పరస్పర వృద్ధిని ప్రోత్సహించడానికి బలమైన నిబద్ధతకు ఇది నిదర్శనం. భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణం సుమారు 800 మిలియన్ డాలర్లు. భారత్ నుంచి ప్రధానంగా ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ఉజ్బెకిస్థాన్ వైపు భారతీయ ఫార్మసీ, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఫోరం నొక్కిచెప్పింది. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక కోణాలతో కూడిన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే కీలక రంగాలుగా వైద్యపరిశ్రమ, వైద్య విద్యను హైలైట్ చేశారు. భారతదేశంతో బలమైన ద్వైపాక్షిక సంబంధాలతో మధ్య ఆసియాలో ప్రధాన కేంద్రంగా ఉన్న ఉజ్బెకిస్థాన్ సిల్క్ రోడ్డు ద్వారా చారిత్రక సంబంధాలను పంచుకుంటుంది. ఈ రెండు దేశాల మధ్య 2వేల సంవత్సరాలకు పైగా ద్వైపాక్షిక సంబంధాలు బలంగా ఉన్నాయి. ఉజ్బెకిస్థాన్ ఎప్పటినుంచో భారతీయ ఫార్మా కంపెనీలు, విశ్వవిద్యాలయాలు,ఆసుపత్రులను స్వాగతించింది. ఈ పరిణామం టూరిజం, మెడికల్ టూరిజం,మెడికల్ ఎడ్యుకేషన్ వంటి రంగాలకు ఊతమిచ్చింది. ఇండిగో, ఉజ్బెక్ ఎయిర్వేస్ ద్వార భారతదేశం, ఉజ్బెకిస్థాన్ మధ్య రోజువారీ విమానాలు ఈ సంబంధాలను సులభతరం చేస్తున్నాయి. రెండు దేశాల్లో ఉన్న నియంత్రణలు, మార్కెట్ అందుబాటు, నాణ్యతా ప్రమాణాల్లాంటి కీలక అంశాల ఆధారంగానే వాణిజ్యం, పెట్టుబడులు సాకారం అవుతాయి. ఈ అంశాలపై లోతైన చర్చలకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదిక ను అందించింది. మందుల అభివృద్ధి, తయారీలో సహకారాన్ని మరిం త పెంచుకోవాల్సిన అవసరాన్ని ఇందులో పాల్గొన్న ప్రముఖులు ప్రధానంగా ప్రస్తావించారు. దీనివల్ల రెండు దేశాల్లో మరింత భరించగల, అందుబాటులో ఉండే వైద్య సదుపాయాలు రెండు దేశాలకు అందుబాటులోకి వస్తాయి. ఫార్మాస్యూటికల్ రంగంలో సహకారం, ఆవిష్కరణలను పెంపొందించడంలో ఫోరం ప్రాముఖ్యతను డాక్టర్ దివ్య రాజ్ నొక్కి చెప్పారు. సర్డోర్ ఎం. రుస్తంబయెవ్, అబ్దుల్లా అజిజోవ్ ఇండో-ఉజ్బెక్ ఫార్మాస్యూటికల్ సహకారం భవిష్యత్తు గురించి ఆశాభావం వ్యక్తం చేస్తూ, పాల్గొన్న వారందరి కృషిని, సహకారాన్ని ప్రశంసించారు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి, సహకారానికి కొత్త మార్గాలను అన్వేషించాలన్న నిబద్ధతతో ఈ సదస్సు ముగిసింది. ఈ కార్యక్రమం సానుకూల ఫలితాలు భారతదేశం, ఉజ్బెకిస్థాన్ రెండింటి పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూరుస్తాయని, వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయని, సంపన్న భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తాయని భావిస్తున్నారు. ఈ కార్యక్రంలో ఇంకా ఉజ్బెకిస్థాన్ ఎంబసీ నుంచి రాయబారులు ఎస్.సుయరొవ్, కె.సమియెవ్, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ అబ్దుల్లా అజిజొవ్, ఎస్. ఒబ్లొయెరొవ్, ఎస్.ఇషంఖనొవ్, నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ దివ్యారాజ్, బీవీకే రాజ్, వెలుగుబంట్ల శ్రీరోహిత్, బుఖారా ప్రాంతీయ ప్రభుత్వాధినేత ముహమ్మద్జన్ రేఖొనొవ్, జె. యుల్దొషెవ్, భారతీయ ఫార్మా కంపెనీలైన హెటెరో ల్యాబ్స్, భారత్ బయోటెక్, ఇతర ప్రధాన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని జిల్లా ప్రజల వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు.మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లా అధికారుల తో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని గురించి పట్టణాలలో , మండలంలో స్వయం సహాయక బృందాలు, పట్టణాభివృద్ధి సంస్థ రిసోర్స్ పెర్సన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలనీ అధికారులను ఆదేశించారు . చేతివృత్తుల వారి సంఖ్య గణనీయంగా ఉన్నదని, కమ్మరి కుమ్మరి ,వడ్రంగి ,మంగలి ,చాకలి, వడ్డెర ,అవసలి ,కంసాలి ,కులవృత్తుల వంశ పారపర్యం గా కొనసాగిస్తున్న వారందరినీ విశ్వకర్మలు గా పిలుస్తున్నామని , ఈ క్రమంలో 18 కులవృత్తుల వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పథకం యొక్క ఉద్దేశం అని అన్నారు.ముఖ్య ఉద్దేశం చేతివృత్తుల వారందరినీ కళా నైపుణ్యం కాలానుగుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని అన్నారు . స్వయం ఉపాధిగా తమ తమ వృత్తిలో చేతి పనిముట్లు ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనులవారు ,ఇనుప పనిముట్లు చేసే కమ్మరి ,కంసాలి వారు ,చర్మకార వృత్తిలో ని మోచీలు ,వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమతులు చేసేవారు, బీట కమ్మరీ, బంగారు, వెండి తయారు చేసే అవసలివారు , కుండలు చేసే కుమ్మరి, బుట్టలల్లే మేదరి వారు, ఇంటి నిర్మాణ పనుల్లో ఉండే ఉప్పరి వారు, పొరకలు, తట్టలు చేసే ఎరుకల వారు ,బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి ,పువ్వులు అల్లే వారు, దర్జీ , చేపలు పట్టే వలలు తయారు చేసేవారు ,మొత్తం 18 కులవృత్తులు ఈ పథకానికి అర్హులు అని తెలియజేశారు. పనిముట్లకు ప్రోత్సాహకం గా 15,000 రూపాయలు అందించడం తో పాటు గుర్తింపు కార్డ్, ధృవీకరణ పత్రం అందజేస్తారని తెలిపారు . మొదటి విడత లక్ష రూపాయల వరకు రుణసదుపాయం గా అందజేస్తారని తిరిగి 18 మాసాలలో చెల్లించాలని ,రెండవ విడత రెండు లక్షల వరకు లోన్ అందజేస్తారని, 36 నెలల్లో తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. పి ఏం స్వనిధి , ముద్ర , పి ఏం ఇ జి పి ద్వారా లోన్ పొంది తిరిగి చెల్లించడం లో విఫలమైన వారికీ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి అనర్హులని తెలిపారు.నైపుణ్యం పెంపు దాల, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం వ్యాపార అవకాశాల పెంపుదలకు సంబంధించిన ముఖ్యంశాలు ఉంటాయి . పిఎం విశ్వకర్మ పోర్టల్ లో వివరాలు పొందుపర్చారని తెలిపారు . సాంప్రదాయ కళలకు నైపుణ్యానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిరంతరం సంభవిస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని ,ఆధునిక పద్ధతులతో శిక్షణ 5 రోజులు నుండి ఏడు రోజుల పాటు శిక్షణ అందిస్తారని , శిక్షణ పొందినవారికి రోజుకు 500 స్టైపనీడ్ అందిస్తారని , ప్రాథమిక కళ నైపుణ్య శిక్షణ, ఆధునిక కళ నైపుణ్యం పెంపు కోసం 15 రోజుల పైచిలుకు శిక్షణ ప్రతిరోజు 500 స్టైపనీడ్ ను అందిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన వారికీ నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ధృవీకరణ లను అందజేస్తారని అన్నారు.ఆధార్ కార్డు , బ్యాంకు ఖాతా , రేషన్ కార్డు తో , డిజిటల్ సేవా కేంద్రాలలో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు . గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ వారి వివరాలను ధృవీకరిస్తారు. జిల్లా అమలు కమిటీ ఆమోదముద్ర వేస్తుంది .ఎమ్ ఎస్ ఎం ఈ, ఎం ఎస్ డి ఇ బ్యాంకు, తదితర అధికారులతో కూడిన కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.ఈ పథకంలో భాగంగామెదక్ జిల్లా నుండి 1534 దరఖాస్తులు స్టేజ్ ల వారీగా త్వరితగతిన ప్రణాళిక బద్ధంగా క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు .చేతి, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ గుల్షన్ సింగ్,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కృష్ణమూర్తి, డి ఆర్డి ఓ శ్రీనివాస్ రావు,పిడి మెప్మా ఇందిరా, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, బీసీ అభివృద్ధి అధికారి నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింహ మూర్తి , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడి కేంద్రాలలో పూర్వ... ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు



మొదటిపేజీ తరువాయి...

అంగన్ వాడి కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు.జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు.చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టైదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు.ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు.అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు- సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుందని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు ను, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించిన, జూలై మొదటి వారం నాటికి జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని,జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్, వేయించాలని అన్నారు. ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు.జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు.చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టైదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు.ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు.అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు- సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి, బ్రహ్మాజీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణ పై వ్యాసరచన పోటీలు

## -సెంట్ విన్సెంట్ విద్యార్థిని,విద్యార్థులకు
## -ఎస్ ఐ చంద్రమోహన్ ఆధ్యర్యంలో



జగదేవపూర్,మేజర్ న్యూస్ : విద్యార్థిని, విద్యార్థులు చెడు అలవాట్లుకు బానిసలు కాకుండా ఉండాలని బాగా చదువుకొని తల్లిదండ్రుల కళలను నెరవేర్చాలని ఎస్ ఐ చంద్రమోహన్ అన్నారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండలంలోని అలిరాజ పేట సెంట్ విన్సెంట్ పాఠశాలలో అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థిని ,విద్యార్థుల కు మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే వాటిపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చినపుడే వారు అనుకున్న గనీమ్యాన్ని చేరినట్లు అని కావున బాగా చదివి వారి ఆశయాలను నెరవేర్చాలని కోరారు. అంతే కాకుండా విద్యార్థులు చదువుకునే దశలో ఎలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుడదని వాటిని వాడడం వలన మీ బంగారు భవిషత్తు పాడవుతుందని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికేట్ లను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వద్దు కల్తీ చేస్తే కఠినచర్యలు తప్పవు






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి జిల్లా లోని చిట్కుల్ గ్రామం లో గల్లా తెలంగాణ సంఘీక సంక్షేమ బాలికాల వసతి గృహం మరియు శ్రీరామ్ లగ్జరీ పురుషుల ప్రైవేట్ హాస్టలను ఎఫ్ఎస్ఎస్ఏఐ బృందం మరియు మొబైల్ (ఫుడ్డు సేఫ్టీ ఆన్ వీల్స్ ) అకస్మిత తనికీలు నిర్వహించారు నాసిరకం ఆహార పదర్దాలను, తేదీ ముగిసిన ఆహార పదార్థాల ను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటళ్లు, రెస్టారెంట్లు,బేకరీలు ,ఇతర ఆహార వ్యాపారులను హెచ్చరించారు .ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి, కమిషనర్ ఫుడ్ సేఫ్టీ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రభుత్వ నిబంధనలప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా లోని చిట్కుల్ గ్రామం లో గల్లా తెలంగాణ సంఘీక సంక్షేమ బాలికాల వసతి గృహంలో తనికీలు నిర్వహించగా మురమరాలు మరియు వేండు కొబ్బరిలో తయారీ తేదీ లేకపోవటం, గసగసాలు లో బ్లాక్ బ్యాగ్స్(లక పురుగులు) వుండటం, వంటగది ప్రాంగణంలో ఈగలు వుండటం, తెగులు నియంత్రణ నిర్వహణ లేకపోవటం, ఫుడ్ హ్యాండ్లర్‌లకు మెడికల్ రికార్డ్‌లు లేకపోవడం, ఫుడ్ హ్యాండ్లర్‌లకు తలపాగాలు( హెడ్ క్యాప్స్) మరియు అప్రాన్లు లేకపోవటం, ఆహార నిర్వాహకులు పరిశుభ్రత శిక్షణ లేకపోవటం, అపరిశుభ్రమైన నిలువ పాత్రలు మరియు ముడి పదార్థాల కంటైనర్ వుండటం, త్రాగునీటి పీహెచ్ పరిమితికి తగీవుండటం గమనించారు. శ్రీరామ్ లగ్జరీ పురుషుల ప్రైవేట్ హాస్టలను తనికీలు నిర్వహించగా ఎఫ్ బిఓ కి ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకపోవటం, డస్ట్‌బిన్‌లు తెరవబడి వుండటం , సరైన వంట గది/తయారి ప్రాంతం లేకపోవటం, నీరు నిలువ వుండే టంకు ధూము మరియు తుపు పాటి వుండటం, కురగాయలు నాసిరకంగా వుండటం, లేబుల్ లేని అశోక కసూరి మేతి, ప్రియం కరేరి మేతి మరియు రూ. 700/- విలువయిన జీడిపప్పు స్వాదినం చేస్కునటు? తేలిపారు, త్రాగునీటి పీహెచ్ పరిమితికి తగి వుండటం గమనించారు, రిఫ్రిజిరేటర్ పనిచేయకుండా వుండటం, ఫుడ్ హ్యాండ్లర్స్ లకు మెడికల్ సర్టిఫికేషన్ లేకుండా వుండటం గమనించారు.

# దాత విద్యార్థులకు ఉచిత బ్యాగులు పెన్నులు పంపిణి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల యందు ఈరోజు మంగళవారం నాడు బచ్చు శత్రజ్ఞుడు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్న విద్యార్థులకు అందరికి బ్యాగులు పెన్నులు పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఒగ్గు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యంగా పాన్సర్ దాత బచ్చు శత్రజ్ఞుడు, ఆయన మంచి మనసున్న వ్యక్తిత్వం, దయాగుణం, సేవగుణం కలవారన్నారు. ఆయన నిరుపేదా విద్యార్థులకు తనకుతోచిన సహాయం చేయడం పట్ల విద్యార్థులు, ప్రధాన ఉపాద్యాయుడు నర్సిములు మరియు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు శ్రీనివాస్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సిహెచ్ నర్సింలు, ఆర్ ఉమారాణి, పి శ్రీశైలం, కె ప్రసన్న , డి పోచన్న , కె హరికాంత్ , జి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వ్యవహరించాలి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ జిల్లా రేగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు ముందుగా సిబ్బంది హాజరు పట్టిక,ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి సారించాలని వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకునివాటికి అవసరమైన మందులుఅందుబాటులో ఉంచుకోవాలని,మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పరిసరాల పరిశుభ్రత వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు,సిబ్బంది అందుబాటులో ఉండాలని,ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలని,ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మెదక్ జిల్లా ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని చూడగొనాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ధరణి సమస్యలను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించే విధంగా పగడ్బందీగా చర్యలు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా వ్యాప్తంగా ధరణి సమస్యలను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించే విధంగా పగడ్బందీగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రేగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండెన్సీనివేదికలను, సిబ్బంది పనితీరును తాసిల్దారును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండెన్సీసమస్యలకు స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని రేగోడు తాసిల్దార్ కార్యాలయ పరిధిలో110 ధరణి దరఖాస్తులు గాను 100అప్లికేషన్ రికార్డ్ స్థాయిలో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాయని,కేవలం10 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో కలవని సిబ్బంది పనితీరును అభినందించారు. రాబోవు రెండు రోజుల్లో



పరిష్కరించే విధంగాచర్యలు తీసుకున్నామన్నారు ధరణిలోకొన్ని మాడ్యూల్స్ తాసిల్దార్ స్థాయిలో,మరికొన్ని ఆర్డీవో స్థాయిలో ఉంటాయని పేరు మార్పు,ఎక్స్ టెంట్ కరెక్షన్,కోర్టు కేసు పి.పి.బి, పట్టా లాండ్స్ గవర్నమెంట్, ల్యాండ్స్ సంబంధిత విషయాలలో ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రజావాణిలోకుటుంబ కలహాలు,కోర్టు కేసుల సమస్యలు,మూడు నాలుగు సంవత్సరాల ఆస్తి తగాదాలు సంబంధించినవి దరఖాస్తులు సమర్పిస్తున్నారని వీటిని సివిల్ కోర్టు సమస్యలుగా పరిగణిస్తూవాటిని ఎలా పరిష్కరించుకోవాలో ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రాపర్ గా గైడ్ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు.రెవెన్యూ పాలన పారదర్శకంగా నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట రేగోడు తాసిల్దార్ బాలమణిసంబంధిత రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ కలిసినా కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : నూతనంగా కమిషనర్ బాధ్యతలు తీసుకున్న ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కార్పొరేటర్ రామచంద్రపురం డివిషన్లో ఉన్న సమస్యలు సండే మార్కెట్ బస్సు రూట్ లో మిగిలి ఉన్న సీసీ రోడ్,హిందూ స్మశవాటికలో అభివృద్ధి,సెంటర్ డివైడర్ మరియు ఇతర ఇతర కాలనీలాల సమస్యల గురించి వివరించిన కార్పొరేటర్ పుష్పనగేష్

# ఆలయంలో ప్రత్యేక పూజలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : అంగారక సంకటహార చతుర్థిని పురస్కరించుకొని స్థానిక తిరుమలాపూర్ హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని గణపతి విగ్రహానికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారికి కమిటీ అధ్వర్యంలో తీర్ధప్రసాదాలను అందజేశారు.

# కళా సేవా రంగాల్లో సారిపల్లి కొండల్ రావు కృషి గొప్పది



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ప్రముఖ పారిశ్రామిక వేత్తసారిపల్లి కొండలరావు పార్వతీపురం నుంచి ఉనికి చాటటానికి భాగ్యనగరం చేరుకున్న కార్య సాధకుడు , శిబికి చెలికాడు , కర్ణుడికి చేబదులివ్వ గలిగినవాడు , సారిపల్లి వంశాంబుధి సార్వభౌముడు దయాగుణ సంపన్నుడు లామ్ కో గ్రూప్ సంస్థల అధిపతి తెలుగు రాష్ట్రాలలో కల్చరల్ సంస్థల దళపతి సారిపల్లి.

**'అందమే ఆనందం ....... ఆనందమే జీవిత మకరందం .....** ' ఈ జీవన సత్యాన్ని తమ జీవితాలకు అన్వయించుకొని ఆనందంగా మనుగడ సాగించే ఉన్నతమైన వ్యక్తుల్ని మనం అరుదుగా చూస్తుంటాం. ఐతే కొందరికి వడ్డించిన విస్తరిగాను మరికొందరికి వడిదుడుకుల ప్రయాణంగాను .. ఇంకొందరికి సుఖదుఃఖాల జీవన సమరంగాను తన అనుభవాల్ని పంచుతుంది . వీటన్నింటికి భిన్నంగా తరతరాల నుండి కొనసాగుతున్న తన తాత , తండ్రుల ఉన్నత ఆశయాలు , ఆదర్శాలు , అత్యున్నత విలువలు ఉగ్గుపాలతో పుణికిపుచ్చుకుని స్వయం శక్తి , పట్టుదలతో ప్రముఖ వ్యాపారవేత్తగా , కల్చరల్ ,ఈశ్వరీయ ఆధ్యాత్మిక వారసునిగా ఎనలేని కీర్తి ప్రతిష్టలను కైవసమ్ చేసుకున్న సారిపల్లి కొండలరావు జీవితం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందన్నది అక్షరసత్యం . కళల కాణాచి నాటి విజయనగరం జిల్లా పార్వతీపురంలో 1941 వ సంవత్సరం జూన్ 25 న " సారిపల్లి అప్పారావు దొర , రత్నాలమ్మ " పుణ్య దంపతులకు సారిపల్లి జన్మించారు . పువ్వు పుట్టగానే పరిమళించి నట్లు అతి పిన్నవయసులో సంపద సృష్టించా లనే లక్ష్యంతో ఉన్నత చదువులు అభ్యసించి "అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా లో మరియు "ఇండియన్ ఇనిస్టిట్యూ ట్ అఫ్ మానేజ్మెంట్కలకత్తాలో శిక్షణపొంది , ఎన్నో విభిన్న పరిశ్రమలు నెలకొల్పి తిరుగులేని విజయాలు సాధించారు . దేశంలోనే ప్రతిష్టాత్మక్షమైన సీ ఎస్ ఐ ఆర్ రిసెర్చ్ అవార్డును భారత రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు . ఓంశాంతి , బ్రహ్మకుమారీస్ సంస్థలో నిత్య విద్యార్థిగా గత 38 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు . "గ్లోబల్ క్వాలిటీ అవార్డు జనీవా లోని స్విజ్జర్లాండ్ లో స్వీకరించారు . ఇంతేకాకుండా పరిశోధనా రంగానికి సంబంధించి ఉత్తమ పారిశ్రామిక వేత్తగా మరోరెండు రాష్ట్రపతి అవార్డ్స్ అందుకున్నారు . ఆక్రమంలో యువ పారిశ్రామిక వేత్త హోదాలో అప్పటి భారతదేశ ప్రధానులు ' ఇందిరాగాంధి, పివి నరసింహారావు ' వంటి హేమాహేమీల అభిమానాన్ని చూరగొని గ్రానైట్ , సిలికాన్ కార్బైడ్ , ట్రాన్స్మిషన్స్ స్విచ్ గేర్స్ టెక్సటైల్స్ రంగాల్లో విశిష్టసేవలందించి , వేలాది కార్మికులకు ఉపాధి కల్పించారు. అంతేకాకుండా గోవా లో ఎస్ బీ ఐ అవార్డు అందుకున్నారుఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కాసుబ్రహ్మానందరెడ్డి , కోట్ల విజయభాస్కరరెడ్డి , డాక్టర్ మర్రిచెన్నారెడ్డి , నారా చంద్రబాబునాయుడు' వంటి ఉద్దండులకు అత్యంత సన్నిహితులుగా మెలిగారు . గత 49 సంవత్సరాలుగా ఎన్నో కల్చరల్ సంస్థలకు అండదండలందిస్తూ ముఖ్యంగా యువకళావాహిని సంస్థకు ప్రధాన పోషకులుగా ఉంటూ కొన్నివేల కార్యక్రమాలకు చేయూత నందించిన దాత శ్రీ సారిపల్లి కొండలరావు 2018 వ సంవత్సరం ఫిబ్రవరి మాసం నుండి ఇప్పటివరకు తెలంగాణ / ఆంధ్ర జానపదకళాకారులకు నెలకు 1000

## యువ కళా వాహిని

రూపాయల చొప్పున 100 మంది కళాకారులకు క్రమంతప్పకుండా అందజేస్తున్న దాత సారిపల్లి వారు . వీరుఅధ్యక్షులుగా ఉంటూ గత 29 సంవత్సరాలుగా డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ నిర్వహించడం , దీనిద్వారా ఎంతో మంది రచయితలు , దర్శకులు , నటులు అటు సినీరంగంలోను ఇటు బుల్లితెరమీద రాణించారు , ఇప్పటికీ రాణిస్తున్నారు కూడా . కరోనా కష్టకాలంలో ఎంతోమంది బీద కళాకారులకు , అర్చకులకు , హరికథకులకు , హరిదాసులకు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్న మహామనిషి సారిపల్లి కొండలరావు ఎంతో మందికి గుప్తదానాలు చేసినవీరు 'చేసిన దానధర్మాలు బయటకి చెప్పకూడదు' అంటారు . ఈ మూడు సంవత్సరాలకాలంలో యువకళా వాహిని సంస్థ ఇప్పటి వరకు 86 కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించింది అంటే దానికి కారకులు , సారిపల్లి . . వీరు 83 వసంతాలు పూర్తిచేసుకుని 84 వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా హృదయపూర్వక జన్మదిన శుభాభినందనలు , శుభాకాంక్షలు పలు కళా సంస్థలు తెలియ జేసాయి యువకళావాహిని కార్యవర్గ సభ్యులు . సారిపల్లి వారి సహస్ర పూర్ణ చంద్ర దర్శన మహోత్సవ వేడుక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 3.7.2024 సాయంత్రం 5.30 గంటలకు జరుగనుంది . ఈమేరకు .లంక లక్ష్మీనారాయణ , జి మల్లికార్జునరావు ,హమీద్ , భాగి శివశంకర శాస్త్రి , కావూరి. సత్యనారాయణ , బొప్పన నరసింహారావు (బుజ్జి) , త్యాగరాజు , శంకర్ , పి ఉమారాణి , అక్కినేని శ్రీధర్ , సంజయ్ భరద్వాజ్ , మూర్తి , డి తిరుమలేశ్వరరావు , సంధ్యావర్షిణి .ఓ ప్ర క ట న లో తెలిపారు

### లక్ష్మణ్ దాస్‌కు

# అంబేద్కర్ జాతీయ అవార్డు




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మన్ దాస్ కు బహుజన సాహిత్య అకాడమీ చే అంబేద్కర్ జాతీయ అవార్డు ప్రధానం చేశారు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు, అకాడమీ పౌండర్ డాక్టర్ నల్లా రాధ కృాఎష్ణ గారు అందించారు. విద్యా వ్యాప్తికి,ఈచ్ వన్ టీచ్ టెన్ కార్యక్రమం,హరితహారం,పర్యావరణ పరిరక్షణ,సామాజిక అంశాలపై కృాఎషి చేసినందుకుగాను అవార్డు ను ప్రధానం చేశారు. అవార్డు పొందిన బన్న లక్ష్మన్ దాస్ మాజీ మంత్రివర్యులు,బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ గారు,చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి గారు లక్ష్మన్ దాస్ ను అభినందించారు. సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృాఎష్ణ ,బాదే వెంకటేష్,వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్మిక సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,అభినందనలు త కాసిపేట గని లో క్లర్క్ గా విధులు నిర్వహిస్తునే,సామాజిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు స్వచ్ఛంద సంస్థ పౌండర్,స్వేరోస్ రాష్ట్ర నాయకులుగా ఉన్నారు ఈ విజేత

# గ్రేస్‌ను ఆవిష్కరించిన టీటీకే ప్రెస్టీజ్



హైదరాబాద్, 25 జూన్ 2024 భారతదేశ ప్రముఖ కిచెన్ ఉపకరణాల బ్రాండ్ టీటీకే ప్రెస్టీజ్, తన తాజా మిక్సర్ గ్రైం డర్ అయిన టీటీకే ప్రెస్టీజ్ గ్రేస్ 3 జార్ మిక్సర్ గ్రైండర్ 750% మరియు ప్రెస్టీజ్ గ్రేస్ 4 జార్ మిక్సర్ గ్రైండర్ 750%ఔ%లను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. అన్ని గ్రైండింగ్, మిక్సింగ్ అవసరాలను తీర్చడానికి రూపొందించ బడిన ఈ కొత్త మిక్సర్ గ్రైండర్‌లు అత్యుత్తమ పనితీరును వినియోగదారు స్నేహపూర్వక విశిష్టతలతో మిళితం చేస్తాయి. ఈ రెండూ కూడా భారతదేశంలో అత్యంత నాణ్యతతో, సగర్వంగా రూపొందించబడ్డాయి. ఈ రెండు మోడల్స్ కూడా పటిష్ఠమైన 750%ఔ% మోటార్ అమర్చబడి అన్ని రకాల పదార్థాలకు సమర్థవం తమైన, వేగవంతమైన గ్రైండింగ్, మిక్సింగ్‌ని అందిస్తాయి. మిక్సర్ గ్రైండర్‌లు అధిక-నాణ్యత కలిగిన స్టెయి న్‌లెస్-స్టీల్ జాడీలతో వస్తాయి. ఇవి మెరుగైన సామర్థ్యం కోసం ఫ్లో బ్రేకర్‌లను కలిగి ఉంటాయి. ప్రెస్టీజ్ గ్రేస్ 3 జార్ మిర్రర్ ఫినిషింగ్‌తో మూడు దృఢమైన పాత్రలను కలిగి ఉంటుంది. ప్రెస్టీజ్ గ్రేస్ 4 జార్ మెరుగైన బహుముఖ అవసరాల కోసం అదనపు జార్‌ను అందిస్తుంది. రెండు మోడల్స్ కూడా పాలీప్రొఫైలిన్‌తో చే సిన అన్‌బ్రేకబుల్ మూతలను కలిగి ఉంటాయి. గ్రైండర్ పని చేసే సమయంలో పదార్థాలను సులభంగా జో డించడానికి వీలుగా సీ-త్రూ డోమ్ లిడ్, క్యాప్ ని కలిగి ఉంటాయి. వీటిలో ఉండే జ్యూసర్ జార్ ఇబ్బంది లేని జ్యూసింగ్ కోసం ఓ సీవ్ (ఫిల్టర్) తో వస్తుంది. ఇది తాజా, ఆరోగ్య కరమైన రసాలను తీయడానికి సరైనది. మోటారు దీర్ఘకాల మన్నికను అందించడానికి వీలుగా, రెండు మోడల్స్ కూడా ఓవర్ లోడ్ రక్షణతో అమర్చబడి ఉంటాయి. తన ఉత్పత్తుల నాణ్యతకు పేరొందిన ప్రెస్టీజ్ ఈ మోటార్‌పై 5 ఏళ్ల వారంటీని, ఉత్పత్తిపై 2 ఏళ్ల వారంటీని అందిస్తోంది. ధర విషయానికి వస్తే, ప్రెస్టీజ్ గ్రేస్ 3జార్ మిక్సర్ గ్రైండర్ 750%ఔ% రూ.4,795, పరిచయ ధర రూ.3,355. ప్రెస్టీజ్ గ్రేస్ 4జార్ మిక్సర్ గ్రైండర్ 750%ఔ% ఎమ్మార్పీ రూ.5,695, పరిచయ ధర రూ. 3,985. టిటికె ప్రెస్టీజ్ గురించి (%ష్ట్రజూం://ఱష్ట్రశీజుశ్.ఎజూతీవర్అస్త్రవ.షశీఎ/) %టిటికె ప్రెస్టీజ్ లిమిటెడ్ అనేది టీటీకే గ్రూప్ లో భాగం. గత ఆరు దశాబ్దాలుగా టిటికె ప్రెస్టీజ్ లిమిటెడ్ భారతదేశ అతిపెద్ద వంటింటి ఉపకరణాల కంపెనీగా ఎదిగింది. గృహిణుల అవసరాలను తీరుస్తోంది. ప్రెస్టీజ్ బ్రాండ్ ప్రతీ ఉత్పాదన కూడా లక్షలాది ఇళ్లలో మొదటి ఎంపికగా ఉంటోంది. ఈ సంస్థ యూకేకు చెందిన హార్వుడ్ హోమ్ వేర్స్ ను కొనుగోలు చేసింది మరియు 2017 ఆగస్టులో భారతదేశంలో జడ్జ్ బ్రాండ్ ను ఆవిష్కరించింది.

# తక్కువ కొలెస్ట్రాల్ నెయ్యిని వినియోగించండి

## ఐటిసి న్యూట్రిషన్ సైన్స్ విభాగ ప్రధాన అధికారి డాక్టర్ భావన శర్మ

హైదరాబాద్:- శతాబ్దాల తరబడి నెయ్యి భారతదేశపు కిచెన్స్ లో వాడుకగాఉపయోగించబడుతోందని, మధ్యస్థంగా వినియోగించినప్పుడు గొప్ప రుచి పోషకాల ప్రయోజనాలకు ఎంతగానో ప్రశంశించబడుతోందని ఈ నేపథ్యంలో తక్కువ కొలెస్ట్రాల్ కలిగిన నెయ్యిని వినియోగించాల్సిందిగా ఐటిసి లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్స్ విభాగ ప్రధాన అధికారి డాక్టర్ భావన శర్మ సూచించారు. రోటీలు నుండి పప్పులు, కూరలు వరకు పండగ మిఠాయిలైన లడ్డూలు, హల్వా వంటి వాటికి నెయ్యి ముఖ్యమైన పదార్థం అన్నారు. ఇది రోజువారీ వంటలను పండగ రోజుల్లో చేసే ఆహారాల రుచిని కూడా మెరుగుపరుస్తుందని, భారతదేశంలో నెయ్యిని దీర్ఘకాల చరిత్ర ఉండి, సాంస్కృఎతిక ప్రాధాన్యతను కలిగి ఉన్నప్పటికీ, దీనిలో ఉన్న అత్యధిక శాచ్యురేటెడ్ ఫ్యాట్ కొలెస్ట్రాల్ కంటెంట్ వలన ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించే కొద్దిమంది వ్యక్తులచే నెయ్యి విమర్శించబడుతోందన్నారు. కానీ కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగించే అవసరమైన పోషకాలు నెయ్యిలో ఉన్నాయని చెప్పబడిం దన్నారు. నెయ్యిలో ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ సహా



అవసరమైన ఫ్యాటీ యాసిడ్స్ ఉన్నాయన్నారు. ఇవి కణజాలం పొరలు కలిసి ఉండడానికి అవసరమైనవి సంజ్ఞానాత్మక పనిని ప్రోత్సహిస్తాయన్నారు. ఈ ఫ్యాట్స్ ఇన్ఫ్లమేషన్ ను తగ్గించడంలో సహాయపడతాయని, పూర్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారు. బ్యుటిరిక్ యాసిడ్ వంటి నెయ్యి పదార్థాలు పేగుల్లో ఇమ్యూన్ కణజాలాన్ని ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయని, ఇమ్యూన్ పనిని శక్తివంతం చేస్తాయన్నారు. నెయ్యిలో ఉన్న మరొక పదార్థం, లినోలెనిక్ ఫ్యాటీ యాసిడ్ (ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్) ఇన్ఫ్లమేషన్ ను నిర్వహించడంలో సహాయపడుతుందని, తద్వారా మంచి ఆరోగ్యానికి ప్రయోజనకరమైనదన్నారు. ఆయుర్వేదంలో నెయ్యి ఎంతో ప్రాధాన్యమైన స్థానం ఉందని, స్వచ్ఛమైన మనస్సు, శరీరాలను పొందడానికి సాత్వికమైన ఆహారంగా చేర్చబడిం దన్నారు. ఆయుర్వేదం ప్రకారం, ఘీ జీర్ణకోస ఎంజైమ్స్ యొక్క స్రావాలను ప్రేరేపించడం ద్వారా ఆహారం జీర్ణమవడంలో సహాయప డుతుం దని,ఇది తరచుగా వనమూలికల మందులను అందించడానికి మాధ్యమంగా ఉపయోగించబడుతుందన్నారు. ఇది ఓజాస్‌ను పెంచుతుందని పేరు పొందిందని, ఇది శరీరం యొక్క కీలకమైన సారాంశాన్ని సూచిస్తుంది వ్యాధులతో పోరాడటానికి శక్తి రక్షణలతో సంబంధాన్ని కలిగి ఉందన్నారు. ఘీలో ప్రధానమైన విటమిన్స్ విటమిన్స్ ఏ,డీ, కే, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఉన్నాయని, అయితే, దీని సంభావ్య ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, నెయ్యి ఇప్పటికీ శాచ్యురేటెడ్ ఫ్యాట్ కొలెస్ట్రాల్ కు ఆధారంగా నిలిచిందన్నారు. తద్వారా దీనిని రోజూ ఉపయోగించడంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, భారతదేశపు కుటుంబాలలో నెయ్యి గణనీయమైన పాత్ర ఉన్నందున, నెయ్యిని వినియోగించకుండా పూర్తిగా మానేయడం కష్టం. కాబట్టి, భాగం సైజ్ ను నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవడం రోజూ నెయ్యిని తీసుకోవడాన్ని నియంత్రించడానికి ఉన్న ఎన్నో మార్గాల్లో ఒకటన్నారు. తక్కువ కొలెస్ట్రాల్ ఉన్న నెయ్యిని వినియోగించడం వంటి ఇతర మీ కోసం మెరుగైనది ఆప్షన్ కు మారడం వంటివి అనుసరించడం దీనిని ఆనందించడానికి ఉన్న వేరొక మార్గం అని చెప్పారు. తయారీ ప్రక్రియలో తక్కువకొలెస్ట్రాల్ అధిశోషణం వంటి ఆహార టెక్నాలజీలో పురోగతితో, రుచి లేదా ప్రయోజనాల్లో ఎలాంటి రాజీ లేకుండా సంప్రదాయబద్ధమైన నెయ్యిని వినియోగించడానికి వినియోగదారులకు ఇప్పుడు ప్రత్యా మ్నాయం లభించిందన్నారు. టెక్నాలజీలో ఈ పురోగతి తయారీ దారులు నెయ్యి రుచి కోల్పోకుండా దానిలోని కొలెస్ట్రాల్ కంటెంట్ ను బాగా తగ్గించడానికి వీలు కల్పించిందన్నారు. ఈ కింది వంటి సాధారణ విధానాల్లో మధ్యస్థంగా తక్కువ కొలెస్ట్రాల్ నెయ్యిని చేర్చి దాని యొక్క గొప్ప రుచి మరియు పోషకాల ప్రయోజనాలను ఈనాడు వినియోగదారులు ఆనందిం చవచ్చునని చెప్పారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : పాఠశాల పున ప్రారంభం సందర్భంగా నిజాంపేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతో కలిసి పాఠశాలలో సందర్శించారు. విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు గురించి తెలియజేస్తూ తరగతి గదులు, గ్రౌండ్ బోర్, స్కూల్ బెంచ్ లు, సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను కోరారు. డిప్యూటీ మేయర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం డిప్యూటీ మేయర్ పీఎంశ్రీ నిధులు ద్వారా మంజూరు అయినా సైన్స్ ల్యాబ్ పనులను సందర్శించి నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని డిప్యూటీ మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రఘునాథ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..




# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి : కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులలో నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. మంగళవారం శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిషన్ లో గల పటేల్ కుంట పార్క్ లో అధికారులతో కలిసి పెండింగ్ పనులను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ మెయింటెనెన్స్ రెగ్యులర్ గా చేపట్టాలని, వాకింగ్ ట్రాక్ లో టైల్స్, టాయిలెట్స్ లో రిపేర్, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం పనులు త్వరగా చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు హెచ్ఎండిఏ డిఈ జగన్, ఏఈ సంధ్య, పటేల్ కుంట పార్క్ సభ్యులు చెన్నయ్య, కొండయ్య, రామచంద్రయ్య, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న పౌరాణిక రంగస్థల నటులు అయ్యదేవర పురుషోత్తమరావు 92వ జయంతి

## శ్రీ చోడేశ్వర నాట్య కళామండలి వారిచే పాండవోద్యోగము శయన దృశ్యం ఘట్టం నాటక ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃప్రముఖ పౌరాణిక రంగస్థల సీనియర్ నటులు, దర్శకులు స్వర్గీయ అయ్యదేవర పురుషోత్తమరావు 92 వ జయంతి కార్యక్రమం అలకాపురి శృంగేరి మఠం ఆలయ సముదాయం వద్ద ఈనెల 30వ తేదీ ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మల్లాది వెంకటరమణ, మల్లాది శ్రీ సాయి హరీష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి వారి ఆధ్వర్యంలో పాండవోద్యోగము నాటకము లోని ముఖ్యమైన ఘట్టం శయన దృశ్యం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే రిటైర్డ్ జి.యం సి. రామకృష్ణ, పాలెం కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. శ్రీ రంగాచార్య, సాహితీ కరిణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, ఎఫ్.ఐ.ఇ కుందుర్తి వెంకట క్రిష్ణ, రిటైర్డ్ ప్రొఫెసర్ పీసపాటి వెంకటేశ్వర్లు, పురాకృతి అధ్యక్షులు పుట్రేవు నీలకంఠేశ్వర్‌రావు, రిటైర్డ్ జ్యుడిషియల్ ఆఫీసర్ యం.యస్.కె ప్రభు, ఆలయ ధర్మకర్త కె. శ్రీనివాస్‌లు హాజరువుతారని తెలిపారు. నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా నటకిరీటి బంగారు పెద్ద వెంకటయ్య, దుర్యోధనుడుగా అచ్యుతుని శివరాంప్రసాద్, అర్జునుడుగా బి. నారాయణ స్వామి నటిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల కవులు, కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన ఆల్కాలిక్ మెటల్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ సభ్యులు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్, సారెగూడెంలోని ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఘన విజయం సాధించిన ఎం.రాము గౌడ్, అతని ప్యానెల్ సభ్యులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. కంపెనీ అడ్వైజర్లుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డిని కమిటీ సభ్యులు, ఉద్యోగులు ఎం.రాము గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి, అభినందించారు. కంపెనీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ఉద్యోగుల సంక్షేమం కొరకు యూనియన్ పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి యూనియన్ అధ్యక్షుడు, కౌన్సిలర్ ఎం.రాము గౌడ్, సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సదానందం, యాదగిరి, ప్రధాన కార్యదర్శి కె.శంకర్, కమిటీ సభ్యులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ)ను రద్దు చేయాలి

## విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త డిమాండ్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : నీట్ 2024 పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా దేశ వ్యాప్తంగా నష్టపోయిన విద్యార్థుల పక్షాన నోరు మెదపని దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నిర్లక్ష్య వైఖరి నశించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నీట్ కు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా హాజరైన నేతలు మాట్లాడుతూ, బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా మోడీ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ ను రాష్ట్ర వ్యాప్తంగా దహనం చేయాలని నిర్ణయించడం జరిగింది. కేవలం (ఎన్టీఏ) డైరెక్టర్ ను తొలగించడం కాదని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను సమూలంగా రద్దు చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పుతూ మరల పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేశారు.**కార్యక్రమంలో పాల్గొన్న నేతలు....** అభిజిత్ యాదవ్ (ఎన్ఎస్.యు.ఐ. రాష్ట్ర సహాయ కార్యదర్శి), కల్లూరు.ధర్మేంద్ర, నెర్లకంటి శ్రీకాంత్ (ఎ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్), అశోక్ రెడ్డి(ఎస్.ఎఫ్.ఐ.రాష్ట్ర సహాయ కార్యదర్శి),శ్రీను(పి.డి.ఎస్.యు కార్యదర్శి),కోటా రమేష్,ఆనగంటి వెంకటేష్ (డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు,కార్యదర్శి), కె.ఎస్.ప్రదీప్(పి.వై.ఎల్.రాష్ట్ర అధ్యక్షుడు), ఎస్.కె.సలీం పాషా(వై.జె.ఎస్.రాష్ట్ర అధ్యక్షుడు), ఎన్.ఎస్.యు.ఐ( శ్రీకర్) ఎస్.ఎఫ్.ఐ(లెనిన్), పి.డి.ఎస్.యు(గౌతమ్), అనీల్,(వి.జె ఎస్), వీరన్న (ఏ.ఐ.వై.ఎఫ్),మాజీద్ అలీ ఖాన్,కళ్యాణ్, (డి.వై. ఎఫ్.ఐ) ఎండి జావెద్, ఫ్మ్యాబాబు (పి.వై.ఎల్) బి.ఎస్ కృష్ణ, పాల్గొన్నారు.

# కాలనీలో సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించండి

## వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో వర్షాల మూలంగా తలెత్తుతున్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలని తద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులు, సిబ్బందికి సూచించారు. కురుస్తున్న వర్షాల మూలంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో డ్రైనేజీలో పొంగి పొర్లి వీధుల్లో మురుగు నీరు ప్రవహిస్తుందని మంగళవారం శ్రీ శ్రీనివాసపురం, ఈస్ట్ హస్తినాపురం కాలనీలో జల మండలి ఎఇ భవ్య, సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఎప్పటికపుడు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని, రహదారులపై మురుగు నీరు నిల్వకుండా చూడాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సిబ్బందికి సూచించారు.

# ఆవిష్కరణ



డా. అరుణ కోదాటి రాసిన అరుణతోరణాలు అనే కవితా సంపుటి దిలీషుక్ నగర్ లోని షిరిడి సంస్థాన్ వారి సాయిబాబా ఆలయం లో , సాయి నాథుని సన్నిధిలోప్ అరుణ భర్త కోదాటి ప్రదీప్ తో కలిసి పుస్తక ఆవిష్కరణ చేసారు.
**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఘనంగా నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కాప్రా, మేజర్ న్యూస్..ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం చర్లపల్లి డివిజన్ మాజీ అధ్యక్షుడు ,ఉద్యమకారుడు నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మైపాల్ రెడ్డి, చక్రిపురం కాలనీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీనివాస్ నాయి జన్మదిన వేడుకలు

అంబర్పేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నాడు గుడిమల్ పార్క్ గుడిమల్కాపూర్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నేతలు వచ్చి శ్రీనివాస్ నాయిని శాలువాతో సన్మానించి పూల బొకేలు అందించి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. 500/82 రాష్ట్ర అధ్యక్షులు పాల్వ శ్రీనివాస్ జన్మదినోత్సవం పురస్కరించుకున్న సందర్భంగా వారికి ఘనంగా అడ్వైజర్ రామకృష్ణ మరియు ఆర్గనైజింగ్సెక్రెటరీ రమేష్ కోడిచెర్ల అదేవిధంగా సంగారెడ్డి ప్రెసిడెంట్ మామిళ్ళ నాగభూషణం వైస్ ప్రెసిడెంట్ వీరన్న క్యాషియర్ సత్తయ్య సన్మానించడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు ఇంద్రనగర్ వైస్ ప్రెసిడెంట్ సింగిడాల రూపేష్ పుస్తకాల సురేష్ పాల్గొనడం జరిగింది

# తీసుకోవాల్సిన పెన్షన్ కోసం పడిగాపులు


**పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ముందు తోపులాట**
**రెండు మూడు రోజులుగా వేచి ఉన్న పెన్షన్ దారులు**
**డబ్బులు అకౌంట్లోనే వేయాలని 2వ వార్డ్ కౌన్సిలర్ గోపాలమ్మ డిమాండ్**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పెన్షనర్ల సమస్యలు అంతా ఇంతా కాదు.పెన్షన్ తీసుకోవాల్సిన వృద్ధులు గంటల తరబడి వేచి చూసే పరిస్థితి నెలకొంది.పెన్షన్ తీసుకునేందుకు మూడు, నాలుగు రోజుల సమయం పడుతుండడంతో వృద్ధులు దివ్యాంగులు మహిళలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పెన్షన్ తీసుకునేందుకు వచ్చిన జనాలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో కాసేపు తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక రెండో వార్డు కౌన్సిలర్ గోపాలమ్మ పెన్షనర్లకు మద్దతుగా నిలిచారు. అధికారులు పెన్షనర్లకు నేరుగా ఖాతాల్లోకే డబ్బులు వెళ్లేలా చూడాలని పేర్కొన్నారు.కేవలం 100 మందికే టోకెన్లు ఇస్తే మిగతా వారి సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా గంటల తరబడి పెన్షన్ డబ్బుల కోసం లబ్ధిదారులు ఆపసోపాలు పడుతున్నారని హెచ్చరించారు. తీసుకోవాల్సిన డబ్బులు సైతం సమయానికి రాకపోవడంతో అధికారుల తీరుపై అటు పెన్షన్ దారులు, ఇటు ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, వృద్ధులు దివ్యాంగులు మహిళలు పాల్గొన్నారు.


# రాజ గోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు

మేజర్ న్యూస్, నంగునూర్:- మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించామని ఎస్సై యు.బాస్కర్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఆదేశానుసారంగా విద్యార్థులకు అవగాహన కల్పించామని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు,ఉపన్యాస పోటీలు నిర్వహించారు.దాదాపు 200 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారికి మొదటి, రెండోవ, మూడో బహుమతి త్వరలో అందజేస్తామన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, తిరుపతి,కన్యాలాల్, హెడ్ కానిస్టేబుల్ యాదవ రెడ్డి, కానిస్టేబుల్ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన పాలిటెక్నిక్ సర్టిఫికెట్ల పరిశీలన

మేజర్ న్యూస్, నంగునూర్:- నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి విడత ఇంజినీరింగ్ ప్రవేశం కోసం మంగళవారం సర్టిఫికేట్ ల ప్రక్రియ ముగిసిందని రాజగోపాల్ పేట ప్రిన్సిపాల్,కోఆర్డినేటర్ జి. సూర్యనారాయణ తెలిపారు. చివరి రోజు 87 మంది సర్టిఫికేట్ లను పరిశీలించారు. నితిన్ పవార్, శ్రీనివాస్, రాజు, సంధ్యా రాణి, రాజమౌళి, శ్రీనివాస్ కవిత, జ్యోతి, స్వామి,బాలమణి తదితరులు పరిశీలించారు.



# ఆర్డీవో ఆదేశాలతో కుడికుంటలో ట్రెంచ్ ఏర్పాటు

జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కుడికుంట లో అక్రమంగా వేసిన రోడ్డు మార్గాన్ని ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు ట్రెంచ్ కొట్టారు.ఇటీవల సర్వే నంబర్ 132 కుడికుంట పై వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా ఆర్డీవో వసంతకుమారి ఆదేశాల మేరకు ఇరిగేషన్ అసిస్టెంట్ ఏ ఈ మధుసూదన్ రెడ్డి , టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్ మంగళవారం జెసిబి తో రెండు మూడు చోట్ల ట్రెంచ్ కొట్టారు.కుంట నుంచి రవాణా మార్గాన్ని ఉపయోగించకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది సాయిలు,టౌన్ ప్లానింగ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# మద్దూర్ ఎస్సై షేక్ యునస్ అహ్మద్ హలీ బదిలీ

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై షేక్ యునస్ అహ్మద్ అలీ మంగళవారం బదిలీ అయ్యారు. ఎన్నికల నేపథ్యంలో బదిలీలో భాగంగా మద్దూర్ పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఎస్సై షేక్ యూనస్ అహ్మద్ అలీ మద్దూర్ స్టేషన్ నుండి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి బదిలీ చేస్తూ మంగళవారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ సి పి అనురాధ ఉత్తర్వులు జారీ చేశారు.




# గ్రామాల్లో విజరంభిస్తున్న దోమలు

**-పారిశుద్ధ్యం పై చర్యలేవి..?**
**-దోమల వెజృంభణకు పారిశుద్ధ్య నిర్వహనే కారణమా..?**
**-ప్రత్యేక పాలనంటే ఇదేనా..?**
**-గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ఉన్నారా.. ?లేరా..?**
**-పరిసర ప్రాంతాలు శుభ్రం చేసి దోమలను అరికట్టాలంటూ ప్రజల రిక్వెస్ట్**



జగదేవపూర్,మేజర్ న్యూస్ : గ్రామాల్లో దోమలు విచ్చల విడిగా చెలరేగాయి వాటికి పగలు.. రాత్రి అనే తేడా లేకుండా కుట్టి ప్రజలను రోగాల పాలు చేసేలా ఉన్నాయి .గ్రామాలను రక్షించవలసిన అధికారులే నిమ్మకు నీరెత్తే విధంగా వ్యవరిస్తున్నారు.జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం తో నిండి విచ్చల విడిగా దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వర్షాకాల సీజన్లో గతంలో ఉన్న అధికారులు గ్రామాల్లో తిరిగి ఎక్కడ చెత్త చెదారం లేకుండా పరిసరాలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేసి దోమలను అరికట్టే వారు. కానీ ఈ సీజన్లో వర్షా కాలం మొదలై సుమారుగా నెల రోజులు దాటుతున్న ఇప్పటివరకు ఏ...వొక్క అధికారి గ్రామాలను తిరిగి చూడడమే కాదు అటుపక్క వచ్చేవారే కరువయ్యారు విజృంభిస్తున్న దోమలపై చేర్యలు తీసుకోకపోవడం పై అధికారులు విఫలమైయ్యారుపెరిగిన పిచ్చి మొక్కలు, ఎక్కడ పడితే అక్కడ నిలిచి ఉన్నా నీటి మడుగులను చూసి గ్రామాల్లో ఉన్న ప్రజలు ఎక్కడ రోగాల బారిన పడతామోన్నన్నాన భయాందోళనలో అధికారులపై ప్రజలు ఆగ్రహానికి గురైతున్నారు.గతం సంవత్సరం లో ఇదే సీజన్లో పారిశుద్ధ్యం లోపం కారణంగా జగదేవపూర్ గ్రామానికి చెందిన ,సాయి ,డెంగ్యూ వ్యాధి తో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స చెందుతూ ప్రాణాలను కోల్పోగా అదే గ్రామానికి చెందిన, రిషి రాజ్,డెంగ్యూ వ్యాధి వ్యాపించి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందారు.వర్షాకాలం సీజన్ మొదలైందంటే చాలు గ్రామాల్లో ఉన్న ప్రజలు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారు. పేరుక పోయినా చెత్త చెదారం వల్ల రోగాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి.ప్రజలకు సూచనలు ఇవ్వాల్సిన అధికారులే పట్టించుకోకపోవడం వల్ల గ్రామాల్లో ఎక్కడ ఉన్నా పారిశుద్ధ్యం ఎక్కడ పడితే అక్కడ ఉన్న పిచ్చి మొక్కలు ఉండి దోమలు కుప్పలు కుప్పలుగా వ్యాప్తి చెంది ఇటు చిన్నా.. పెద్ద అని తేడాలేకుండా వారిపై దండయాత్ర చేస్తున్నాయి. సాయంత్రం కాస్సేపు ప్రజలు చల్ల గాలికి వెళ్లి మేడ పై కూర్చున్న వారికి ప్రశాంతత లేకుండా వారిని కుట్టడంతో ఎక్కడ వారిని రోగాల పాలు చేస్తాయోనని ప్రజలు భయాందోళనకు గురైతున్నారు.అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టక సర్పంచుల పదవి కాస్త ముగియడంతో ప్రత్యేక పాలనలో భాగంగా ప్రతీ.. గ్రామంలో ప్రత్యేక పధికారులను నియమించింది మొదట్లో వారి పాలనను చూసి ప్రజలచే షెబాష్ అనిపించుకున్నారు. కాగా వారు మొదట్లో మురిపించి తీరా ఏ..వొక్క అధికారి గ్రామాల్లో కనిపించక పోవడంతో జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా వచ్చిన అధికారులను చూసిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు గ్రామాలపై దృష్టి పెట్టి వారి వారికి నియమించిన గ్రామాల్లో వారు పర్యటించి చెత్త, చెదారం తొలగించి,మోరీలల్లో బ్లీచింగ్ పౌడర్ జల్లి, దోమలకు ఫాగింగ్, ఎక్కడెక్క నీటి నిలువలు ఉన్నాయో గమనించి వాటిని తొలగించి ప్రజలకు రోగాలు దరి చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను పలు గ్రామాల ప్రజలు రిక్వెస్ట్ చేస్తున్నారు.

# పాలకేంద్రం ఛైర్మన్‌గా బండ సుమన్

కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ పాలకేంద్రం ఛైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన బండ సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం డెయిరీ సూపర్‌వైజర్ కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రానున్న రోజులలో డైరీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

